జాతీయ వార్తను ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.కామ్‌లో
కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రికలో ప్రచురిస్తాం. మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

మంగళవారం | 26-5-2026 | శ్రీకాకుళం | సంపుటి: 3 సంచిక: 683 పేజీలు: 4 వెల : రూ.7

## మీరు తరిమేశారు..

# మేం ఆహ్వానించాం..!



* పరిశ్రమలు రాకుండా గత ప్రభుత్వం పెట్టుబడిదారులను అడ్డుకుంది
* మేం నచ్చజెప్పి తీసుకువచ్చాం
* కూటమి ప్రభుత్వంలో 23 నెలల్లో.. రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు
* యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనే ప్రభుత్వ ధ్యేయం
* చంద్రబాబు రాష్ట్రానికి, దేశానికి రోల్ మోడల్
* రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
* జిల్లాలో ఎంఎస్ఎంఈ పార్కులకు శంకుస్థాపన



**కోటబొమ్మాళి/సంతబొమ్మాళి, మే25(వార్త):** గత వైసీపీ పాలనలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు వచ్చే వారిని కమీషన్ల పేరుతో వేధించి భయభ్రాంతులకు గురిచేశారని, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత 23 నెలల్లో రూ.23లక్షల కోట్లు పెట్టుబడులు వచ్చాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. గత వైసీపీ ప్రభుత్వం పారిశ్రామికవేత్తలను భయపెట్టడం వల్లే వారు ఈ రాష్ట్రానికి దండం పెట్టి వెనుదిరిగారని ఆయన మండిపడ్డారు. టెక్కలి నియోజకవర్గం, కోటబొమ్మాళి మండలం చీపుర్లపాడు గ్రామ పరిధిలో సోమవారం రాష్ట్ర ప్రభుత్వం రూ. 10.51 కోట్ల వ్యయంతో, 12.22 ఎకరాల విస్తీర్ణంలో 74 ప్లాట్లతో నూతనంగా అభివృద్ధి చేయనున్న ఎంఎస్ఎంఈ (పార్కుకు ఆయన శంకుస్థాపన చేశారు.రాష్ట్ర పారిశ్రామిక ప్రగతికి ఎంఎస్ఎంఈ పార్కులు విప్లవాత్మక సోపానాలుగా నిలుస్తాయని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఉద్ఘాటించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రవ్యాప్తంగా 38 పార్కులకు వర్చువల్ విధానంలో శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి అచ్చెన్నాయుడు గత ప్రభుత్వ వైఫల్యాలపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రజాస్వామ్యంలో 'గొడ్డలి పార్టీ'కి ఎలాంటి స్థానం లేదని, అధికారం కోసం సొంత బాబాయినే అడ్డంగా నరికేసే వారిని ప్రజలు పాతాళానికి పంపారని అచ్చెన్నాయుడు అన్నారు. 2019-2024 మధ్య కాలంలో గ్రామాల్లో కనీసం గుప్పెడు మట్టి కూడా పోయకుండా అభివృద్ధిని పూర్తిగా గాలికొదిలేశారని విమర్శించారు. యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనే ప్రథమ ప్రాధాన్యంప్రతి ఇంటికో పారిశ్రామికవేత్తను తయారు చేయడమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రధాన లక్ష్యమని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. అంతర్జాతీయ స్థాయిలో 'సీబీఎన్' అంటేనే ఒక బ్రాండ్ అని, ఆయన నాయకత్వం పట్ల పెట్టుబడిదారుల్లో అపారమైన నమ్మకం ఉందన్నారు. 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానంతో పారిశ్రామికవేత్తలను విశేషంగా ఆకర్షిస్తున్నామని, గూగుల్, రిలయన్స్, మిట్టల్ వంటి దిగ్గజ సంస్థలు రాష్ట్రం వైపు చూస్తున్నాయని వివరించారు. ఎన్నికల హామీ మేరకు యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించే దిశగా కూటమి ప్రభుత్వం శరవేగంగా అడుగులు వేస్తోందని ఆశాభావం వ్యక్తం చేశారు. శ్రీకాకుళం జిల్లాలో వలసలను అరికట్టి, యువతకు, మహిళా సంఘాలకు స్థానికంగానే ఉపాధి అవకాశాలు మెరుగుపరచడమే ఈ ఎంఎస్ఎంఈ పార్కుల ముఖ్య ఉద్దేశమని మంత్రి పేర్కొన్నారు. స్థానిక ఉత్పత్తుల విక్రయాలకు ఇవి అద్భుత వేదికలుగా మారనున్నాయన్నారు. జిల్లా అభివృద్ధికి ప్రజలు, యువత పూర్తి సహకారం అందించాలని పిలుపునిచ్చారు. అలాగే నియోజకవర్గంలో తాగునీటి ఎద్దడికి శాశ్వత పరిష్కారం చూపే దిశగా ప్రభుత్వం రూ. 620 కోట్లు మంజూరు చేసిందని, 2029 నాటికి ఆ ప్రాజెక్టును పూర్తి చేసి ప్రజల దాహార్తి తీరుస్తామని ఆయన హామీ ఇచ్చారు. మన జిల్లా అభివృద్ధి పథంలో పరుగులు పెట్టాలంటే పారిశ్రామికీకరణే మన ముందున్న ఏకైక మార్గం. పరిశ్రమలు వస్తేనే మన జిల్లా రూపురేఖలు మారతాయని అచ్చెన్నాయుడు అన్నారు. రైతన్నలు పెద్ద మనసు చేసుకుని పరిశ్రమల స్థాపనకు తమ భూములను అందిస్తే.. మన జిల్లాలోకి భారీ పెట్టుబడులు వస్తాయి. తద్వారా మన యువతకు, మన బిడ్డలకు ఇక్కడే లక్షలాది ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఉపాధి కోసం మన యువత పొట్టచేతపట్టుకుని వేరే ప్రాంతాలకు వలసపోయే దుస్థితి తప్పుతుంది. కానీ... నేడు మన జిల్లాలో జరుగుతున్న పరిస్థితులు చూస్తుంటే నా గుండె తరుక్కుపోతోంది. ఒక పక్క జిల్లాను అభివృద్ధి చేయాలని మనం అహర్నిశలు శ్రమిస్తుంటే.. అభివృద్ధిని ఓర్వలేని కొందరు స్వార్థపరులు, పరిశ్రమలు వస్తుంటే అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తున్నారు. జిల్లాలో పరిశ్రమలు నెలకొల్పేందుకు ప్రజలంతా ఏకతాటిపైకి వచ్చి సహకరించాలని ఆయన మనస్ఫూర్తిగా కోరారు. 2029 నాటికి నేరడి బ్యారేజీ పూర్తిజిల్లా ప్రజల 60 ఏళ్ల సుదీర్ఘ కలకు త్వరలోనే మోక్షం కలగనుందని, నేరడి బ్యారేజీ నిర్మాణంతో జిల్లా సస్యశ్యామలం కాబోతోందని మంత్రి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పట్టుదల, కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు సహకారం వల్లే ఇది సాధ్యమైందన్నారు. దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న ఈ బృహత్తర ప్రాజెక్టును పూర్తి చేసే సువర్ణ అవకాశమన్నారు. రాష్ట్ర మంత్రిగా తనకు, జిల్లా శాసనసభ్యులకు మరియు అధికారులకు దక్కడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. 2029 నాటికి నేరడి బ్యారేజీ నిర్మాణాన్ని వంద శాతం పూర్తి చేసి జాతికి అంకితం చేయాలన్న దృఢ నిశ్చయంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉన్నారని తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే జిల్లాలోని ప్రతి బీడు భూమికీ సాగునీరు అందుతుందని, రైతన్నలు ఏడాదికి మూడు పంటలు పండించుకుంటూ సిరులు పండించే సువర్ణ అధ్యాయానికి శ్రీకారం చుట్టబోతున్నామని మంత్రి ఉద్ఘాటించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, టెక్కలి ఆర్డీవో కృష్ణమూర్తి, పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరివర ప్రసాద్, అధికారులు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### కుటుంబానికో పారిశ్రామిక వేత్త తయారు కావాలి

**పొందూరు:** కుటుంబానికో పారిశ్రామిక వేత్తను తయారు కావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం "ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్త" నినాదంతో ఈ ప్రతిష్టాత్మకమైన ఎంఎస్ఎంఈ పార్కుల కార్యక్రమాన్ని సోమవారం ఆయన ఆమదాలవలస నియోజక వర్గం పొందూరు మండలం, వి.ఆర్. గూడెం గ్రామంలో ఎమ్మెస్ఎంఈ పార్కుకు వర్చ్యువల్ గా శంకుస్థాపన చేశారు. స్థానిక ఉపాధిని పెంపొందించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఒక్కో ఎంఎస్ఎంఈ పార్కును ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ పార్కుల నిర్మాణం దశలవారీగా జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీఎ పిడి కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

### శిలగాంలో ఎం.ఎస్.ఎం.ఈ పార్క్‌కు శంకుస్థాపన




**కవిటి:** ఉద్దానం ప్రాంత ఆర్థికాభివృద్ధికి దోహదపడే ఎంఎస్ఎంఈ పార్క్ నిర్మాణానికి కవిటి మండలం శిలగాం గ్రామంలో సోమవారం ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ బాబు, శాసనమండలి సభ్యులు నర్తు రామారావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో అశోక్ బాబు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో పరిశ్రమల అభివృద్ధి ద్వారా రైతు కుటుంబాలకు స్థిరమైన ఆదాయం కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. ఉద్దానం ప్రాంతంలో ముఖ్యంగా కొబ్బరి ఆధారిత వ్యవసాయానికి మరింత ప్రోత్సాహం లభించేలా ఎంఎస్ఎంఈ పార్క్ ఉపయోగపడుతుందని తెలిపారు. రైతులకు మార్కెటింగ్, నిల్వ, ప్రాసెసింగ్ సదుపాయాలు అందుబాటులోకి రావడం వల్ల గిట్టుబాటు ధరలు పొందే అవకాశం పెరుగుతుందని చెప్పారు. ఈ పార్క్ ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడటంతో పాటు మహిళలకు స్వయం ఉపాధి మార్గాలు కూడా విస్తరించనున్నాయని పేర్కొన్నారు. వ్యవసాయాన్ని పరిశ్రమలతో అనుసంధానం చేస్తూ గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. ఎన్నో ఏళ్లుగా ప్రజలు కోరుకున్న అభివృద్ధి పనులు ఒక్కొక్కటిగా కార్యరూపం దాల్చుతున్నాయని, ఉద్దానం ప్రాంతాన్ని పారిశ్రామికంగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని అశోక్ బాబు స్పష్టం చేశారు. ఒడిశా సరిహద్దుల్లో ఉన్న ఇచ్ఛాపురం నియోజకవర్గం దశాబ్దాలుగా పెట్టుబడులు, పరిశ్రమలు లేక వలసల ప్రాంతంగా మారిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దుస్థితిని మార్చేందుకే కూటమి ప్రభుత్వం వికేంద్రీకృత పారిశ్రామికీకరణకు శ్రీకారం చుట్టిందని, స్థానిక ఉత్పత్తులను ఆధునీకరించి ఇక్కడి ప్రజలను పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా ప్రోత్సహిస్తామని చెప్పారు. అనంతరం ఎమ్మెల్సీ నర్తు రామారావు మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా పల్లెలను అభివృద్ధి చేయడమే ధ్యేయమన్నారు. ఈ ప్రాంతంలో కొబ్బరి ఆధారిత పరిశ్రమల ఏర్పాటుపై త్వరలోనే ప్రజల నుంచి అభిప్రాయ సేకరణ చేపడతామని వెల్లడించారు.వ్యవసాయానికి దీటుగా గ్రామీణ పరిశ్రమలను ప్రోత్సహించేందుకు, మూడో విడత కింద ప్రభుత్వం ఈ 'ప్లగ్ అండ్ ప్లే' పార్కుల ఏర్పాటుకు శ్రీకారం చుట్టిందని ఆర్డీవో రాచర్ల అప్పలరాజు వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఎల్ త్రినాథ్, తహసిల్దార్ ఎం కృష్ణమూర్తి, ఏవో శ్రీనివాసరెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు పొందల కృష్ణారావు, బార్ల చిన్నబాబు, సదానంద రౌళో, మణిచంద్ర ప్రకాష్ రెడ్డి, ఎర్ర బాస్, సంతోష్ పట్నాయక్, కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, అధికారులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### గ్రామీణ యువత..పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

**జలుమూరు:**సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల స్థాపన ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండకర్ అన్నారు. జలుమూరు మండలం ఏనేటి కొత్తూరు గ్రామంలో రూ.9.27 కోట్ల అంచనా వ్యయంతో 8.95 ఎకరాల విస్తీర్ణంలో నూతనంగా నిర్మించనున్న ఎంఎస్ఎంఈ పార్కుకు సోమవారం ఆయన స్థానిక ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తితో కలిసి భూమి పూజ చేశారు. విజయవాడలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్వహించిన 'వన్ ఫ్యామిలీ - వన్ ఎంటర్ ప్రెన్యూర్' సమ్మిట్‌లో భాగంగా జిల్లాలో ప్రతిపాదించిన 4 కొత్త పార్కులకు (టెక్కలి, ఆముదాలవలస, నరసన్నపేట, ఇచ్ఛాపురం) ఇక్కడి నుంచే వర్చువల్‌గా శంకుస్థాపనలు జరిగాయి.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పుట్టుకతో ఎవరూ గొప్పవారు కాలేరని, నిరంతర కృషి, పట్టుదలతోనే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని పేర్కొన్నారు. గ్రామీణ యువత, మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు ఈ పార్కులు అద్భుత సోపానాలుగా నిలుస్తాయన్నారు. నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ప్రతి కుటుంబంలో ఒకరిని పారిశ్రామికవేత్తగా మార్చాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి సంకల్పమని చెప్పారు. చిన్న పరిశ్రమలతో ప్రయాణం ప్రారంభించిన వారే భవిష్యత్తులో దిగ్గజ పారిశ్రామికవేత్తలుగా ఎదుగుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీనేత బగ్గు అర్చన, హార్టికల్చర్ అధికారి ప్రసాద్, ఏపీఐఐసీ అధికారులు, కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## మద్యం అధిక ధరలపై..

# మాటల యుద్ధం



* సొండి వైన్స్ తీరుపై ఎదురుదాడి
* అధిక ధరలకు మద్యం విక్రయాలు
* నిత్యం మందుబాబులతో గొడవ
* ఇదేంటని అడిగితే సిండికేట్ వాటా అంటున్న యజమానులు
* పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు

**సోంపేట, మే 25 (వార్త):** మద్యం అధిక ధరలకు విక్రయించడం పట్ల సోంపేట ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజూ మద్యం షాపులు వద్ద మాటల యుద్ధాలు జరుగుతున్నాయి. అరికట్టాల్సిన అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడం... మద్యం దుకాణదారులు బరితెగించి రేట్లు పెంచేయడంతో తరచూ షాపులు వద్ద గొడవలు పెరిగిపోతున్నాయి. బీరు బాటిల్స్ పైన, పేద వర్గాలు కొనుగోలు చేసే చీప్ లిక్కర్ క్వార్టర్ బాటిల్ పైన పది రూపాయలు పెంచుకుంటూ అక్రమంగా అధిక ధరలకు విక్రయించడాన్ని ప్రతి ఒక్కరు తప్పుబడుతున్నారు. ఈ క్రమంలోనే ఆదివారం రాత్రి సోంపేట శివారున వున్న సొండి వైన్స్ వద్ద సోంపేటకు చెందిన యువకులు షాప్ సిబ్బందితో తీవ్ర వాగ్వాదానికి దిగడంతో అక్కడ పరిస్థితులు అదుపు తప్పాయి. ఈ సందర్భంలో సిబ్బంది పెంచిన పదిరూపాయలు సిండికేట్ వాటా అంటూ చెప్పడం గమనార్హం. ఈ మాత్రం పెంచకపోతే సిండికేట్ దేనికంటూ సిబ్బంది గర్జించడం గమనార్హం. కొనుగోలుదారుల బాధ భరించలేని సిబ్బంది అదనంగా వసూలు చేసిన డబ్బులు తిరిగి ఇవ్వడంతో పరిస్థితి సద్దుమణిగింది. సోంపేట మండలం మొత్తం మీద ప్రతి చోటా పరిస్థితి ఇలానే ఉంది. సోంపేట పట్టణంలో నాలుగు దుకాణాలు, బారువ, కొర్లం, ఇసుకల పాలెం జంక్షన్ మొదలైన చోట్ల మద్యం షాపుల్లో ధరలు విపరీతంగా పెంచి సామాన్య జనం కష్టాన్ని పీల్చి పిండేస్తున్నారు. ఇంత పబ్లిక్ గా దోపిడీ జరుగుతున్నా సోంపేటలో అడిగే నాథుడు లేకపోవడం దురదృష్టకరమంటూ అన్ని వర్గాలు ఆవేదన చెందు తున్నాయి. ఈ అన్యాయాన్ని అధికార కూటమి నాయకులు, ప్రతిపక్ష నేతలు ఎందుకు ప్రశ్నించడం లేదని జనం వాపోతున్నారు.



## మఖరజోలలో భయపెట్టిన భల్లూకం

* అర్థరాత్రి నిద్రలో ఉండగా మేడపైకి వచ్చిన ఎలుగు
* భయకంపితులైన గ్రామస్తులు



**మందస, మే 26(వార్త):** భల్లూకాల భయం ప్రజలకు తప్పడంలేదు. అటవీశాఖాధికారులు ఈ సమస్యకు పరిష్కారం చూపకపోవడంతో ఏక్షణాన ఏం ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. మందస మండలంలోని మఖరజోల గ్రామానికి నేటి వరకు ఎలుగుబంట్ల భయం ఉండేదికాదు. కానీ, ఆదివారం అర్థరాత్రి సమయంలో పెద్ద ఎలుగుబంటి గ్రామంలో దూరి, ప్రజలను భయపెట్టింది. వాతావరణం చాలా వేడిగా ఉండడంతో ఇళ్లలో నిద్రించలేని కొంతమంది మేడపై నిద్రించారు. అర్థరాత్రి ఏదో జంతువు అలజడి విని, నిద్ర మేల్కొని చూసే సరికి పెద్ద ఎలుగుబంటి ఏకంగా మేడపైకి వచ్చేసింది. అనుమానం వచ్చి, టార్చిలైట్లు వేసి, చూసేసరికి వారి అనుమానం నిజమైంది. దాబాలపై అటు ఇటు తిరుగుతూ ఎలుగుబంటి హల్ చల్ చేసింది. భయాందోళనలకు గురైన ప్రజలు బిగ్గరగా కేకలు వేశారు. గ్రామస్తుల అరుపులు విని, ఎలుగుబంటి మేడను దాటుకుంటూ.. దిగి సమీపంలోని తోటల్లోకి వెళ్లిపోయింది. ఎలుగుబంటి నుంచి ఎటువంటి ప్రమాదం జరుగకపోవడంతో స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు. ఇదిలా ఉండగా.. వేసవికాలం కావడంతో చల్లగాలి కోసం ప్రజలు మేడలపై నిద్రించడం అలవాటు. ఈ తరుణంలో ఎలుగుబంటి ఏకంగా మేడలపైకి ఎక్కడంతో ప్రజలు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. మఖరజోల గ్రామానికి ఎలుగుబంట్ల బెడద ఉండేది కానీ, ఉద్దానం దగ్గరగా గ్రామం ఉంటుందని స్థానికులు చెప్పారు. అటవీశాఖాధికారులు స్పందించి, ఎలుగుబంట్ల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, లేకపోతే ప్రాణాపాయం పొంచి ఉందని ప్రజలు చెబుతున్నారు.

## 27న సర్ అన్నెపు పరశురాం పాత్రో 80వ వర్ధంతి



**మందస, మే 25(వార్త):** సర్ అన్నెపు పరశురాం పాత్రో 80వ వర్ధంతి సంస్మరణ సభ ఈ నెల 27న శ్రీకాకుళంలో నిర్వహిస్తున్నట్టు డాక్టర్ చింతాడ రామ్మోహన్నాయుడు చెప్పారు. 26.06.1875న జన్మించిన పాత్రో 27.05.1946న మరణించారన్నారు. భారతీయ విద్యా, సామాజిక, రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన మహనీయుడు సర్ అన్నెపు పరశురాం పాత్రో అని, ఆ మహనీయుని 80వ వర్ధంతి సందర్భంగా నిర్వహించబడుతున్న సంస్మరణ కార్యక్రమానికి కళింగాంధ్ర సమాజంలోని ప్రతీ ఒక్కరికి హృదయపూర్వక ఆహ్వానం పలుకుతున్నామన్నారు. శ్రీకాకుళం శాంతినగర్ కాలనీలో గల కళింగ భవన్‌లో ఈనెల 27న సాయంత్రం 4 గంటలకు సంస్మరణ సభ జరుగుతుందన్నారు. ఆహ్వాన కమిటీ, కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందన్నారు. వెనుకబడిన వర్గాల విద్యా అవకాశాలు, సామాజిక న్యాయం కోసం జీవితాంతం అవిరళ కృషి చేసిన దూరదృష్టి గల మహానుభావుడని, న్యాయం, విద్య, సమానత్వం అనే విలువలను ఆచరణలో చూపిన మహోన్నత వ్యక్తిత్వాన్ని స్మరించుకుంటూ నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో జాతి, మత, కుల భేదాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ పాల్గొని ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పించాలని కోరారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## మండలస్థాయి మహానాడు విజయవంతం చేయండి



**మందస, మే 25(వార్త):** తెలుగుదేశం పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే మహానాడు కార్యక్రమాన్ని ముందుగా క్లస్టర్ వారీగా మండలస్థాయిలో నిర్వహిస్తున్నట్టు తెలుగుదేశం పార్టీ మందస మండల అధ్యక్షుడు, కళింగ కార్పోరేషన్ రాష్ట్ర డైరక్టర్ బావన దుర్యోధన చెప్పారు. మందస మండలంలోని హరిపురం సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ బాబు, పలాస శాసనసభ్యురాలు గౌతు శిరీష ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ పెద్ద పండుగ మహానాడు మొట్ట మొదటిసారిగా క్లస్టర్ల వారీగా జరుగుతుందన్నారు. తెలుగుదేశం పార్టీ పలాస నియోజకవర్గ సమన్వయకర్త వెంకన్నచౌదరి ప్రత్యేక పర్యవేక్షణలో మందస మండల మహానాడు వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించబడుతున్నాయన్నారు. దీనిలో భాగంగా ఈ నెల 27, 28 తేదీలలో బాలిగా-హరిపురం జంక్షన్ లో గల నరేష్ ఫంక్షన్ హాల్ లో 27, 28 తేదీల్లో ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు వర్చువల్ గా జరుగుతుందన్నారు. పలాస శాసనసభ్యురాలు గౌతు శిరీష పిలుపు మేరకు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ పసుపు చొక్కాలు ధరించి, సభ్యత్వం కార్డు మెడలో వేసుకుని ఈ వేడుకలకు తరలిరావాలని బావన దుర్యోధన కోరారు.

## ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి



**మందస, మే 26(వార్త):** గ్రామాల్లో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని వీరగున్నమ్మపురం మాజీ సర్పంచ్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు క్రి గోపాలకృష్ణ కోరారు. మందస మండలంలోని వీరగున్నమ్మపురం గ్రామంలో సోమవారం జెమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం జరిగింది. కార్యక్రమంలో గోపాలకృష్ణ మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు, దాతలు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించబడుతుంటాయన్నారు. ప్రస్తుతం వైరల్, టైఫాయిడ్, మలేరియా వ్యాధులు ఉండడంతో ప్రజలు ఇటువంటి శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శిబిరంలో 83 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. వీరిలో కొందరిని రిఫరల్ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ శరత్(జనరల్ సర్జరీ), డాక్టర్ శ్వేత(జనరల్ మెడిసిన్), ఆప్తమాలజి టెక్నీషియన్ పావని ఫార్మశిస్టు జగదీష్, విజయ, పార్వతి, ఈసీజీ టెక్నీషియన్ దేవి వైద్యసేవలు అందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ క్రి గోపాలక్రిష్ణతో పాటు కొండల తేజేశ్వరరావు, చిన్న తదితరులు పాల్గొన్నారు.


## మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే శిరీష



**మందస, మే 25(వార్త):** పలాస నియోజకవర్గం శాసనసభ్యురాలు గౌతు శిరీషా మానవత్వం చాటు కున్నారు. మందస మండలంలోని దున్నవూరు గ్రామంలో జరుగుతున్న వివాహ కార్యక్రమానికి ఎంఎల్ఏ శిరీషా వెళు ండగా.. మార్గం మధ్యలో హరిపురం వద్ద ఇద్దరు మహిళలు రెండు వాహనాలపై వెళ్తుండగా ప్రమాదం జరిగింది. ఎదురెదురుగా వస్తున్న ఈ రెండు వాహనాలు ఢీకొనడంతో ఓ మహిళలకు గాయాలయ్యాయి. ప్రమాదాన్ని చూసిన శిరీషా వెంటనే కారును ఆపి, గాయపడిన మహిళను ఓదార్చారు. మంచినీళ్లను తాగించారు. తక్షణమే వైద్య సదుపాయం అందించాలని తెలుగుదేశం పార్టీ నాయకులు, సిబ్బందికి సూచించారు. దీంతో వారు హుటాహుటిన హరిపురంలో ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో చేర్పించారు. ఎంఎల్ఏ గౌతు శిరీషా చూపిన మానవత్వానికి స్థానికులు అభినందనలు తెలిపారు.

## వాసుదేవ స్వామిని దర్శించుకున్న ఒడిస్సా మైనింగ్ మంత్రి

### మహేంద్రగిరులలో జరిగే యజ్ఞానికి ఆహ్వానం



**మందస, మే 25(వార్త):** ఒడిస్సా రాష్ట్ర మైనింగ్ మంత్రి బిభూతి భూషణ్ జన్న మందస పట్టణంలోని వాసుదేవ స్వామిని సోమవారం రాత్రి దర్శించుకున్నారు. ఆలయంలో మంత్రికి ప్రధాన అర్చకులు, వేద పండితులైన గోపినంబాల దాసుకూర్మాచార్యులు ఆలయ సంప్రదాయ, మర్యాదలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వాసుదేవునికి మంత్రి బిభూతి భూషణ్ జెన్నా ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం దుశ్శాలువతో మంత్రిని అర్చకులు సన్మానించారు. మహేంద్ర పర్వతం వద్ద జరుగుతున్న యజ్ఞానికి ఆహ్వాన పత్రికను వాసుదేవునికి సమర్పించారు. యజ్ఞానికి శ్రీత్రిదండిచిన్న జీయర్ స్వామి వారికి ఆహ్వానం చేస్తామని చెప్పి, అర్చక బృందానికి స్వాగతం పలికారు. ఆయనతోపాటు ఒడిశా మైనింగ్ మంత్రి శాఖ అధికారులు, ఆధ్యాత్మికవేత్తలు పాల్గొన్నారు.

## బ్రాంచ్ మేనేజర్‌కు సన్మానం

**సోంపేట, మే 25 (వార్త):** సోంపేట ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ ఎం వెంకటేష్ దంపతులకు బ్రాంచ్ ఏజెంట్లు తోటి సిబ్బంది సోమవారం సాయంత్రం ఘనంగా సత్కరించారు. రెండేళ్లు సోంపేటలో విశేషమైన సేవలు అందించి గజపతినగరం బ్రాంచ్ కు బదిలీపై వెళ్తున్న సందర్భంగా ఈ సత్కారాన్ని చేపట్టారు. ముఖ్యఅతిథిగా హాజరైన సీనియర్ డెవలప్మెంట్ ఆఫీసర్ శివప్రసాద్ పాత్రో మాట్లాడుతూ నిరంతనం సిబ్బందితో ఏజెంట్లతోనూ స్నేహపూర్వకంగా ఉంటూ రెండేళ్లలో సోంపేట బ్రాంచ్లో గణనీయమైన బిజినెస్ పెంపొందించడంలో వెంకటేష్ పాత్ర ఎనలేనిదని కొనియాడారు. ముఖ్యంగా ఏజెంట్లకు పనితనంలో మెలకువలు నేర్పించడంలో ఎంతో శ్రద్ధ చూపారని అన్నారు. బ్రాంచ్ మేనేజర్ వెంకటేష్ వద్ద వ్యాపారానికి సంబంధించి ఎన్నో కొత్త విషయాలు నేర్చుకున్నామని పలు ఏజెంట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారి దంపతులకు దుస్సాలువ కప్పి పూలమాలలు వేసి జ్ఞాపిక అందించి సన్మానించారు. కార్యక్రమంలో వసంతరావు రామ్మూర్తి పద్మలోచన వాసు వెంకటరమణ భాస్కరరావు మణికంత తదితరులు పాల్గొన్నారు.



# గౌతు కుటుంబంపై ఆరోపణలు అసత్యాలు

- అభివృద్ధి పనులే సమాధానం
- మాటలు కాదు, అభివృద్ధే మా జవాబు
- టీడీపీ నేత లొడగల కామేశ్వరరావు యాదవ్



**పలాస, మే 25 (వార్త):** పలాస నియోజకవర్గంలో గౌతు కుటుంబంపై వస్తున్న ఆరోపణలు పూర్తిగా అసత్య ప్రచారమని, ప్రజల మనసులు గెలుచుకోవడమే గౌతు కుటుంబం అసలైన సంపాదనని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి లొడగల కామేశ్వరరావు యాదవ్ అన్నారు. పలాస నియోజకవర్గ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ గౌతు కుటుంబం ఎప్పుడూ ఎవరి ఆస్తులు దోచుకోలేదని, ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించుకుందని పేర్కొన్నారు. స్వర్గీయ గౌతు లచ్చన్న చిన్న రైతు కుటుంబం నుంచి ఎదిగి పలుమార్లు ప్రజా ప్రతినిధిగా ఎన్నిక కావడం ఆయన సేవాతత్వం, ప్రజల విశ్వాసానికి నిదర్శనమని ఆయన చెప్పారు. మాజీ ఎమ్మెల్యే గౌతు శ్యామ్‌సుందర్ శివాజీ కూడా పలాస--సోంపేట ప్రాంత ప్రజల గుండెల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న నాయకుడని కొనియాడారు. "గౌతు కుటుంబం డబ్బు సంపాదించలేదు.. ప్రజల మనసులు సంపాదించింది. వారు దోచుకున్నది ఎవరి ఆస్తులు కాదు, ప్రజల ప్రేమాభిమానాలు" అని కామేశ్వరరావు యాదవ్ అన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే గౌతు శిరీష నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి పని చేస్తున్నారని ఆయన తెలిపారు. ముఖ్యంగా రోడ్ల అభివృద్ధి విషయంలో గత పాలకులు నిర్లక్ష్యం చేసిన పలు ప్రాంతాలను ప్రస్తావిస్తూ, కేటి రోడ్డులోని టర్నింగ్ దగ్గర చిన్న భాగాన్నికూడా సరిచేయలేకపోయారని, ఇంద్ర చౌక్ వద్ద పాడైపోయిన రహదారి కూడా బాగు చేయలేకపోయారని విమర్శించారు. ఎల్.సి. గేట్ అవతల బాలకృష్ణ హాస్పిటల్ ఎదురుగా ఉన్న రోడ్డు తీవ్రంగా దెబ్బతిన్నా దానిపై దృష్టి పెట్టలేదని అన్నారు. కానీ ఇప్పుడు తాళభద్ర గేట్ నుంచి కాశీబుగ్గ పెట్రోల్ బంక్ వరకు రహదారి అద్దంలా మెరిసేలా అభివృద్ధి చేయబడిందని పేర్కొన్నారు. ఇక అభివృద్ధి కేవలం మాటల్లో కాకుండా పనుల్లో కనిపించాలన్నారు. నర్సిపురం కాలనీ ప్రాంతంలో చినుకు పడితే కూడా వెళ్లలేని పరిస్థితి ఉండేదని, అక్కడ ఇటీవల శంఖుస్థాపన చేయడం ద్వారా ప్రజలకు ఉపశమనం కలిగించారని చెప్పారు. పూడిలంక గ్రామానికి కోట్ల నిధులు రప్పించడం, ప్రతి రైతుకు సాగునీరు అందించే చర్యలు ప్రారంభించడం వంటి అంశాలను ఆయన గౌతు శిరీషమ్మ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలుగా వివరించారు. పలాస ప్రాంత యువతకు ఉపాధి అవకాశాలు పెంచేందుకు ఎయిర్‌పోర్ట్ సాధన దిశగా కృషి జరుగుతోందని, "ప్రతి చేతికి పని" అనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారని అన్నారు. ఉత్తరాంధ్రకు వచ్చిన ఏకైక కేంద్రీయ విద్యాలయం పలాసాకు రావడంలో గౌతు శిరీషమ్మ కృషి కీలకమని పేర్కొన్నారు. ప్రతిపక్షాలు వాస్తవాలు మాట్లాడాలని, అభివృద్ధిపై సూచనలు ఇవ్వాలని, వ్యక్తిగత విమర్శలు చేయడం మానుకోవాలని కామేశ్వరరావు యాదవ్ సూచించారు. ముఖ్యంగా "అల్లుడు టాక్స్" వంటి పదజాలంతో చౌకబారు రాజకీయాలు చేయవద్దని హితవు పలికారు. అభివృద్ధి పనులు చేసిన వారిని అభినందించే సంస్కృతి రావాలని కోరారు. పలాస నియోజకవర్గ ప్రజలు వదంతులు, అసత్య ప్రచారాలను నమ్మకుండా వాస్తవాలను గుర్తించాలని, గౌతు కుటుంబం ప్రజాసేవలో ఇంకా ఎన్నో మంచి పనులు చేస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు లేబర్ యూనియన్ అధ్యక్షులు అంబటి కృష్ణమూర్తి, 27వ వార్డు మాజీ కౌన్సిలర్ గురిటి సూర్యనారాయణ, కాశీబుగ్గ క్లస్టర్ కన్వీనర్ సవర రాంబాబు, సంపతిరావు సుధాకర్, తారక రమేష్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## మహానాడుకు తరలిరండి

### ఎమ్మెల్యే గౌతు శిరీష



**పలాస, మే 25 (వార్త):** తెలుగుదేశం పార్టీకి ఎంత ముఖ్యమైన పండుగని, ప్రతి ఒక్కరూ మహానాడు విజయవంతం చేయాలని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష పిలుపునిచ్చారు. పలాస నియోజకవర్గం ఎమ్మెల్యే కార్యాలయం నుండి పలాస నియోజకవర్గం పరిధిలో తెలుగుదేశం కుటుంబ సభ్యులుతో సోమవారం మహానాడు సమావేశంపై కాన్ఫరెన్స్ కాల్ నిర్వహించారు. ఈనెల 27. 28 తేదీలలో వర్చువల్ గా క్లస్టర్ పరిధిలో జరగబోయే మహానాడులో తెలుగుదేశం పార్టీ క్లస్టర్ కన్వీనర్లు, కోకన్వీనర్లు, యూనిట్ కన్వీనర్లు, యూనిట్ కోకనుర్లు, బూత్ కన్వీనర్లు, బూత్ కో కన్వీనర్లు, మండల పెద్దలు, గ్రామ అధ్యక్షులు కార్యదర్శులు, కె ఎస్ ఎస్ లు వివిధ హోదాలో ఉన్న పెద్దలు, ఇతర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష పిలుపునిచ్చారు. ఈ కాన్ఫరెన్స్ కాల్ లో పలాస కాశీబుగ్గ మునిసిపాలిటీ, పలాస మండలం, వజ్రపుత్తూరు మండలం, మందస మండలాల ముఖ్య నాయకులు 10 క్లస్టర్లు యొక్క క్లస్టర్ కన్వీనర్లు, కోకన్వీనర్లు, యూనిట్ కన్వీనర్లు,యూనిట్ కో కన్వినర్లు, బూత్ కన్వీనర్లు, బూత్ కో కన్వినర్లు, కె ఎస్ ఎస్ లు మండల నాయకులు, వివిధ హోదాల్లో ఉన్న పెద్దలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహానాడు ఏర్పాట్లపై వజ్జ సమీక్ష

విజయనగరం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఎచ్చెర్ల అసెంబ్లీ నియోజకవర్గ మహానాడు పరిశీలకులుగా నియమితులైన ఏపీటీపీసీ చైర్మన్ ఠ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వజ్జ బాబూరావు సోమవారం రణస్థలం మండలంలో విస్తృతంగా పర్యటించారు. మహానాడు కార్యక్రమం విజయవంతం కావడానికి చేపట్టాల్సిన ఏర్పాట్లు, పార్టీ శ్రేణుల సమన్వయం, కార్యకర్తల భాగస్వామ్యం తదితర అంశాలపై నాయకులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వజ్జ బాబూరావు మాట్లాడుతూ మహానాడు తెలుగుదేశం పార్టీకి ఒక పండుగ వంటిదని, పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సమస్యలు, అభివృద్ధి లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లే గొప్ప వేదిక అని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ శ్రేణులు మహానాడు విజయవంతం కోసం కృషి చేస్తున్నారని, ఎచ్చెర్ల నియోజకవర్గం కూడా ఆదర్శవంతంగా మహానాడు నిర్వహణలో నిలవాలని ఆకాంక్షించారు. రణస్థలం మండలంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమైన ఆయన, మహానాడు కార్యక్రమానికి భారీగా ప్రజలను, అభిమానులను తరలించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. గ్రామ స్థాయి నుండి పార్టీ శక్తిని సమీకరించి, ప్రతి కార్యకర్త మహానాడు విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం దేశంలో నెలకొన్న ఇంధన సమస్యల వలన ఈ సారి మహానాడు డిజిటల్ విధానంలో జరపడానికి నిర్ణయం తీసుకున్న తరుణంలో నియోజకవర్గం పరిధిలోని 10 క్లస్టర్ల పరిధిలో కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనేలా చర్యలు తీసుకుని మహానాడు విజయవంతం చేయాలన్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న నాయకులు, కార్యకర్తలను అభినందించిన వజ్జ బాబూరావు, పార్టీ కోసం నిరంతరం పనిచేసే ప్రతి ఒక్కరికి నాయకత్వం అండగా ఉంటుందని తెలిపారు. మహానాడు నిర్వహణకు సంబంధించి పలు సూచనలు, కార్యాచరణ ప్రణాళికలపై నాయకులు చర్చించారు. ఈ కార్యక్రమంలో రణస్థలం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు లంక శ్యామ్, కలిశెట్టి సూర్యనారాయణతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విజయనగరం ఎంపీ కలిశెట్టిని కలిసిన వజ్జ

విజయనగరం పార్లమెంట్ పరిధిలోని ఎచ్చెర్ల అసెంబ్లీ నియోజకవర్గ మహానాడు పరిశీలకులుగా నియమితులైన ఏపీటీపీసీ (ఏపీటీపీసీ) చైర్మన్, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వజ్జ బాబూరావు సోమవారం విజయనగరంలో విజయనగరం పార్లమెంట్ సభ్యులు (ఎంపీ) కలిశెట్టి అప్పలనాయుడుని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. రాజకీయ చర్చలు?ఎచ్చెర్ల నియోజకవర్గ పరిశీలకులుగా బాధ్యతలు స్వీకరించిన వజ్జ బాబూరావుని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు దుశ్శాలువాతో ఘనంగా సత్కరించి, అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీని వజ్జ బాబూరావు శాలువాతో సత్కరించి తన కృతజ్ఞతలు చాటుకున్నారు. ఈ భేటీలో ఎచ్చెర్ల నియోజకవర్గంలో పార్టీ బలోపేతం, రాబోయే మహానాడు కార్యక్రమాల నిర్వహణ, స్థానిక రాజకీయ అంశాలపై ఇరువురు నేతలు కాసేపు చర్చించారు. ఆయనతో పలాస యువ నాయకులు, సాసుమాన ?చంద్రమౌళి, కొరికాన శంకర్ తదితరులు ఉన్నారు.





# పాడవుతున్న కరక్కాయ విత్తనాలు

- లక్షల రూపాయల విలువైన నిల్వలపై నిర్లక్ష్యమా?
- విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్



**సారవకోట, మే 25(వార్త):** సారవకోట మండల కేంద్రంలోని సామాజిక అటవీ శాఖ గిడ్డంగిలో నిల్వ ఉంచిన కరక్కాయ విత్తనాలు పురుగుపట్టి పాడవుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. లక్షల రూపాయల విలువ చేసే ఈ విత్తనాలు చాలా కాలంగా గిడ్డంగిలోనే ఉండిపోవడంతో వాటి వినియోగంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. స్థానికుల కథనం ప్రకారం, గిరిజన ప్రాంతాల్లో అటవీ అభివృద్ధి, జీవనోపాధి అవకాశాల పెంపు లక్ష్యంగా ప్రభుత్వం ఈ విత్తనాలను పంపిణీ చేయాల్సి ఉన్నప్పటికీ, సరైన ప్రణాళిక, పర్యవేక్షణ లేకపోవడంతో అవి గిడ్డంగుల్లోనే నిల్వ ఉండిపోయాయని చెబుతున్నారు. కాలక్రమేణా విత్తనాలు పురుగుపట్టి నాణ్యత కోల్పోతుండటంతో ప్రభుత్వ ఆస్తి వృథా అవుతోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గిడ్డంగిలో ఉన్న విత్తనాల పరిస్థితిని అధికారులు పరిశీలించి వాస్తవ పరిస్థితులపై సమగ్ర విచారణ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. నిల్వల నిర్వహణలో నిర్లక్ష్యం జరిగి ఉంటే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధి కోసం ఉద్దేశించిన విత్తనాలు సకాలంలో లబ్ధిదారులకు చేరకపోవడం వల్ల ప్రభుత్వ లక్ష్యం నెరవేరలేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. భవిష్యత్తులో ఇటువంటి పరిస్థితులు తలెత్తకుండా నిల్వల నిర్వహణ, పర్యవేక్షణ వ్యవస్థను బలోపేతం చేయాలని స్థానికులు సూచిస్తున్నారు. ఈ విషయంపై సంబంధిత అటవీ శాఖ అధికారులు స్పందించి విత్తనాల నిల్వలు, వాటి వినియోగంపై స్పష్టత ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు.

## చల్లవానిపేట జంక్షన్ రోడ్డుపైనే వ్యాపారాలు

**జలుమూరు, మే 25 (వార్త):** శ్రీకాకుళం జిల్లా జలుమూరు మండలం చల్లవానిపేట జంక్షన్‌లో రహదారిపైనే వ్యాపార కార్యకలాపాలు కొనసాగుతుండటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు, వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం వేళల్లో రహదారికి ఇరువైపులా వ్యాపారులు దుకాణాలు ఏర్పాటు చేయడం వల్ల ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని చెబుతున్నారు. ఈ జంక్షన్ ఒడిశా రాష్ట్రంలోని గజపతి ప్రాంతం నుంచి శ్రీకాకుళం వైపు వెళ్లే వాహనాలతో పాటు నరసన్నపేట--పాతపట్నం మార్గంలో నడిచే బస్సులు, ఇతర వాహనాలకు కీలక కూడలిగా ఉంది. రద్దీ సమయాల్లో రహదారిపై వ్యాపారాలు నిర్వహించడం వల్ల వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడి తరచూ ట్రాఫిక్ నిలిచిపోతోందని ప్రయాణికులు పేర్కొంటున్నారు. ప్రత్యేకించి బస్సులు, సరుకు రవాణా వాహనాలు, ద్విచక్ర వాహనాలు జంక్షన్ వద్ద ఇరుక్కుపోవడంతో ప్రయాణికులు ఆలస్యానికి గురవుతున్నారని అంటున్నారు. అత్యవసర సేవలకు సంబంధించిన వాహనాల సంచారానికి కూడా ఇబ్బందులు కలిగే పరిస్థితి నెలకొంటోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రజా రహదారులపై వ్యాపారాలు నిర్వహించడం వల్ల ప్రమాదాలకు అవకాశం పెరుగుతోందని, పాదచారులు కూడా రోడ్డు మీదుగా నడవాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని పలువురు అభిప్రాయపడుతున్నారు. వ్యాపారులకు ప్రత్యామ్నాయ స్థలాలను కేటాయించి రహదారులను ఆక్రమణల నుంచి విముక్తం చేయాలని కోరుతున్నారు. రాకపోకలు సజావుగా సాగేందుకు సంబంధిత అధికారులు, పోలీసు శాఖ తక్షణ చర్యలు తీసుకుని ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించాలని ప్రయాణికులు, స్థానిక ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. చల్లవానిపేట జంక్షన్‌లో ట్రాఫిక్ నియంత్రణ చర్యలను కట్టుదిట్టం చేయాలని కోరుతున్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## స్త్రీ శక్తి పథకం.. మహిళల భద్రతకు భరోసా

**హిరమండలం, మే 25 (వార్త):** ఈ నెల 27,28 తేదీల్లో తెదేపా జాతీయ అధ్యక్షుడు,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ప్రతిష్టా త్మకంగా నిర్వహిస్తున్న మహానాడు - 2026ను స్త్రీ శక్తి పథకం ఇతివృత్తంగా జరనుందని తెదేపా రాష్ట్ర కార్యదర్శి,జెడ్పీటీసి పొగిరి బుచ్చిబాబు అన్నారు. శనివారం మండల కేంద్రం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఏపిలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న స్త్రీ శక్తి మహిళల ఉచిత బస్సు ప్రయాణం పథకం వలన కేవలం రవాణా రంగమే కాకుండా ఇతర రంగాలు కూడా లాభాలు పడుతున్నాయన్నారు.దీని ద్వారా మహి ళలు రాష్ట్రమంతా ఉచితంగా ఏపిఎస్ఆర్టీసి బస్సుల్లో ప్రయాణించ గలుగుతున్నారన్నారు.మహిళల ఉపాధి రంగంలో,ఉద్యోగాలకు వెళ్లే మహిళల ప్రయాణ ఖర్చు తగ్గిందని,చిన్న తరహా చేపడుతున్న మహిళా ఉద్యోగస్తులు రోజువారీ వేతన పనులకు రాకపోకలకు సులభతరమైందన్నారు.గ్రామీణ మహిళలు పట్టణాల్లో ఉపాధి అవకాశాలు పొందుతున్నారని,విద్యారంగంలో కళాశాలలకు,కోచింగ్ సెంటర్లకు వెళ్లే విద్యార్థులకు మంచి ప్రయోజనం చేకూరుతుందన్నారు.పేద కుటుంబాల బాలికలు చదువు కొనసాగించే అవకాశాలు పెరిగాయన్నారు.దీంతో పాటు డ్రాపౌట్స్ శాతం తగ్గే అవకాశం ఉందని,చిన్న వ్యాపారాలు,మార్కెట్ రంగంలో మహిళల మార్కెట్లు,వ్యాపార కేంద్రాలకు సులభంగా వెళ్లగలుగుతున్నారన్నారు.

# అర్జీలు ఎప్పటికప్పుడు పరిష్కరించుకోవాలి

*** 143 అర్జీలు స్వీకరణ * జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహమ్మద్ ఖాన్**



**శ్రీకాకుళం, మే 25 (వార్త):** అర్జీలు ఎప్పటికప్పుడు పరిష్కరించుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహమ్మద్ ఖాన్ తెలిపారు. ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదికను జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్జీలు పెండింగ్‌లో లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కారం చేసుకోవాలన్నారు. ప్రతీ రోజు ఒక గంట సమయం కేటాయించి అర్జీలు పరిష్కారం చేయా లన్నారు. సోమవారం నిర్వహించిన అర్జీల స్వీకరణలో 143 అర్జీలు స్వీకరించారు. ఇందులో రెవెన్యూ 69, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ19, పంచాయతీరాజ్ సంస్థ 9, ఏపీ ఈపీడీసీఎల్ 7, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ 7, రూరల్ డెవలప్మెంట్ 5, సాంఘిక సంక్షేమ గురుకుల సంస్థ 4, ఏపీ స్కిల్ డెవలప్మెంట్ 4, ఆర్ అండ్ బి 3, సర్వే సెటిల్మెంట్ 2, ఇతర శాఖలు కలిపి మొత్తంగా 143 అర్జీలు స్వీకరించారు. అర్జీల స్వీకరణలో జిల్లా రెవెన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, డిప్యూటీ కలెక్టర్లు పద్మావతి, జి. జయదేవి, పాల్గొనగా మీ కోసం కార్యక్రమంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



### ఫిర్యాదుల పరిష్కారంలో నాణ్యత, పారదర్శకతకు ప్రాధాన్యం

ప్రజా ఫిర్యాదులు స్వీకరణ కార్యక్రమంలో అందిన ఫిర్యాదుల పరిష్కారంలో నాణ్యత, పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలని, ఆయా ఫిర్యాదులు త్వరితగతిన పరిష్కరించి ఫిర్యాదుదారులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి, ఐపీఎస్ సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల స్వీకరణ , పరిష్కారం (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి జిల్లా ఎస్పీ మొత్తం 70 ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజల నుంచి అందిన ప్రతి ఫిర్యాదుపై సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని చట్ట ప్రకారం విచారణ జరిపి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో స్వీకరించిన అర్జీలను జిల్లా ఎస్పీ స్వయంగా పరిశీలించి, ఫిర్యాదుదారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం సంబంధిత అధికారులతో వెంటనే ఫోన్‌లో మాట్లాడి, తక్షణ చర్యలు తీసుకుని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ఈ పబ్లిక్ గ్రీవెన్స్ కార్యక్రమంలో పౌర సంబంధిత వివాదాలు, కుటుంబ సమస్యలు, ఆస్తి వివాదాలు, మోసపూరిత ఘటనలు తదితర అంశాలకు సంబంధించిన మొత్తం 70 ఫిర్యాదులను జిల్లా ఎస్పీ స్వీకరించారు.



## మహానాడు పోస్టర్ ఆవిష్కరణ

**పాతపట్నం, మే 25 (వార్త):** తెలుగుదేశం పార్టీ నిర్వహించనున్న హైబ్రిడ్ మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు (ఎంజీఆర్) పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో సోమవారం మహానాడు కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎంజీఆర్ మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు ఎంతో ఆత్మీయంగా, ఘనంగా నిర్వహించుకునే పెద్ద పండుగ మహానాడు అని పేర్కొన్నారు. ఈ నెల 27, 28 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా 1,848 క్లస్టర్లలో హైబ్రిడ్ విధానంలో మహానాడు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పార్టీ సిద్ధాంతాలు, అభివృద్ధి కార్యక్రమాలు, భవిష్యత్ కార్యాచరణపై ఈ సమావేశాలు కీలకంగా నిలుస్తాయని చెప్పారు.పాతపట్నం నియోజకవర్గంలోని 12 క్లస్టర్లలో కూడా మహానాడు కార్యక్రమాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఎమ్మెల్యే వెల్లడించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. గ్రామస్థాయి నుంచి ప్రతి కార్యకర్త మహానాడులో చురుకుగా పాల్గొని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, మండల అధ్యక్షులు, కార్యకర్తలు, టీడీపీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాపురం గ్రామస్థుల కష్టాలు తీర్చాలని డీఆర్ఎంకు వినతి

**పాతపట్నం, మే 25 (వార్త):** నౌపడ-గుణుపూర్ రైల్వే లైన్‌లోని గేట్ నంబర్ 19 మూసివేతతో పాతపట్నం మండలంలోని వెంకటాపురం గ్రామ ప్రజలు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరుతూ బీజేపీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు సిరిపురం తేజేశ్వరరావు సోమవారం ఈస్ట్ కోస్ట్ రైల్వే వాల్తేరు డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్(డీఆర్ఎం)కు వినతిపత్రం సమర్పించారు. రైల్వే అధికారులు గేట్ నంబర్-19ను మూసివేయడంతో గ్రామస్థులు ప్రత్యామ్నాయంగా 300 మీటర్ల దూరంలో ఉన్న గేట్ నంబర్-20 వద్ద లిమిటెడ్ హైట్ సబ్‌వే (ఎల్‌హెచ్ఎస్)ను వినియోగించాల్సి వస్తోందని తెలిపారు. అయితే గ్రామం నుంచి ఆ అండర్‌పాస్‌కు సరైన అప్రోచ్ రోడ్డు లేకపోవడంతో విద్యార్థులు, రైతులు, వృద్ధులు, రోజువారీ ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు.ఈ పరిస్థితుల కారణంగా పాఠశాలలు, వ్యవసాయ భూములు, మార్కెట్లు, అత్యవసర సేవలకు చేరుకోవడం గ్రామస్థులకు కష్టసాధ్యంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ప్రస్తుతం గేట్ నంబర్--18 వద్ద ఉన్న అండర్‌పాస్ మార్గం అత్యంత ఇరుకుగా ఉండటంతో 108 అంబులెన్సులు, ఫైర్ ఇంజన్లు వంటి అత్యవసర వాహనాలు వెళ్లలేని పరిస్థితి నెలకొందని రైల్వే అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఇది ప్రజల భద్రతకు ముప్పుగా మారిందన్నారు.వెంటనే వెంకటాపురం గ్రామం నుంచి గేట్ నంబర్--20 వద్ద ఉన్న సబ్‌వే వరకు సురక్షితమైన అప్రోచ్ రోడ్డును నిర్మించాలన్నారు. తక్షణ చర్యలు తీసుకోవాలని డీఆర్ఎంను కోరారు.

### ప్రభుత్వ బడులే విద్యార్థుల

# భవిష్యత్‌కు పునాదులు

*** ఆమదాలవలస ఎమ్మెల్యే, పీయూసీ చైర్మన్ రవికుమార్**



**పొందూరు, మే 25 (వార్త):** ప్రభుత్వ బడులే విద్యార్థుల భవిష్యత్‌కు పునాదులని ఆమదాలవలస ఎమ్మెల్యే, పీయూసీ చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. మండలంలోని తోలాపి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించిన 'బడి పిలుస్తోంది' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ పురవీధుల్లో ప్రభుత్వ బడులు కల్పిస్తున్న సౌకర్యాలు, ఆవశ్యకతను తెలియజేస్తూ పెద్ద ఎత్తున ప్రదర్శనలు జరిపారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ బడుల్లో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, వసతులు, విద్యా బోధనల తీరును వివరించారు. పాఠశాలలో చేర్పించేందుకు అంగీకార పత్రాలను అందజేశారు. ఎమ్మెల్యే రవికుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ బడులు బలోపేతానికి ప్రభుత్వం పెద్ద పీటవేస్తోందని అన్నారు. నాణ్యమైన విద్యాను అందించేందుకు అర్హత కలిగిన ఉపాధ్యాయులకు విద్యా బోధనలపై నిరంతరం శిక్షణా తరగతులు నిర్వహిస్తుందని తెలిపారు. విద్యార్థుల్లో విద్యా సామర్థ్యాలను పెంపొందించుకునేలా గుణాత్మకమైన విద్యను అందిస్తున్నామని తెలిపారు. మధ్యాహ్న భోజనపథంలో పౌష్టికాహారం అందిస్తున్నామని, తల్లికి వందనం క్రింద ఓ కుటుంబంలో ఎంతమంది ఉంటే అంతమందికి రూ.1500అందిస్తున్నామని తెలిపారు. తోలాపి గ్రామంలో ప్రభుత్వ బడిలో చదువుకుని వివిధ ఉన్నత స్థాయి ఉద్యోగాల్లో స్థిరపడ్డారని ఆయన గుర్తు చేశారు. వీరిలో ఎక్కువ మంది ఉపాధ్యాయులు కావడం విశేషమని తెలిపారు. ప్రభుత్వ కొలువుపట్టాలంటే ఇక్కడి ప్రభుత్వ బడిలో చదవాలని సూచించారు. ఈయనతోపాటు ఎంఈవోలు ఎం.వాగ్దేవి, పట్నాన రాజారావు, ప్రధానోపాధ్యాయిని అల్లిన ఉమాదేవి, టీడీపీ నేతలు బొనిగి శ్రీరామూర్తి, అప్పలనాయుడు, లోలుగు కామరాజు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు. తోలాపి గ్రామంలోగల చేనేత వాడ కార్మికులు తమ సమస్యలను ఎమ్మెల్యే, పీయూసీ చైర్మన్ కూన రవికుమార్ దృష్టికి తీసుకు వచ్చారు. ఇటీవల వీచిన ఈదురు గాలులకు, కురిసిన వర్షానికి విద్యుత్ సరఫరా నిలిచిపోయిందిన ఆయన దృష్టికి తీసుకు వచ్చారు. అలానే చేనేత వాడకు విద్యుత్ లోఓల్టేజ్ సమస్య పట్టిపీడిస్తుందని దీంతో కార్మికులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే రవికుమార్ సమస్యలను పరిష్కరించాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు.

## జనగణన లెక్కింపు వేగవంతం చేయాలి

*** జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**

**శ్రీకాకుళం, మే 25 (వార్త):** జిల్లాలో జనగణన గృహ జాబితా లెక్కింపు ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ నుంచి ఆయా మండలాల తహసీల్దార్లు, ఎంపీడీఓలతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. దేశాభివృద్ధి ప్రణాళికల రూపకల్పనకు జనగణన ఎంతో కీలకమైందని, ప్రతి ఇంటి వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు.క్షేత్రస్థాయిలో విధులు నిర్వహిస్తున్న ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు ప్రజలతో స్నేహపూరిత వాతావరణంలో మెలుగుతూ సమాచారాన్ని సేకరించాలని సూచించారు. ఇంటింటికీ వెళ్తున్న సిబ్బందికి ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించి, సరైన వివరాలు అందించాలని కోరారు. డేటా నమోదు ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావుండకూడదని, అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. ఈ సమీక్షలో జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వరరావు, ఆర్డీఓ కృష్ణమూర్తి, సి-సెక్షన్ సూపరింటెండెంట్ రాజేశ్వరరావు, వివిధ మండలాల అధికారులు పాల్గొన్నారు.




# సాంకేతికతపై పట్టు సాధించాలి

*** ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి**
*** పోలీసు శిక్షణ కేంద్రం సందర్శన**





**శ్రీకాకుళం, మే25 (వార్త):** తండేవలసలోని జిల్లా పోలీసు శిక్షణ కేంద్రాన్ని జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి సోమవారం సాయంత్రం సందర్శించారు.ఈ సందర్భంగా అక్కడ శిక్షణ పొందుతున్న ట్రైనీ కానిస్టేబుళ్లతో మాట్లాడి, వారికి అందిస్తున్న శిక్షణ అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. పోలీసు విధుల్లో క్రమశిక్షణ, ప్రజలతో మర్యాదపూర్వ కంగా వ్యవహరించడం, చట్టాలపై అవగాహన పెంపొందించుకోవడం, సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించడం వంటి అంశాలపై ట్రైనీ కానిస్టేబుళ్లకు సూచనలు చేశారు. శిక్షణ కేంద్రంలో ఇండోర్, అవుట్‌డోర్ శిక్షణ కార్యక్రమాలను జిల్లా ఎస్పీ పరిశీలించి కొత్త చట్టాలు, సైబర్ నేరాలు, దర్యాప్తు విధానాలు తదితర అంశాలపై అందిస్తున్న శిక్షణను, అవుట్‌డోర్‌లో పరేడ్, డ్రిల్, శారీరక దారుఢ్య శిక్షణ, ఆయుధాల వినియోగం వంటి అంశాలను పరిశీలించి ట్రైనీ కానిస్టేబుళ్లకు పలు సూచనలు చేశారు. పోలీసు విధుల్లో శారీరక సామర్థ్యంతో పాటు చట్టాలపై సమగ్ర అవగాహన కూడా అవసరమని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.శిక్షణను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు.అనంతరం శిక్షణ కేంద్రంలో కల్పిస్తున్న మౌలిక వసతులు,మెడికల్ సెంటర్, భోజనశాల,ఆహార నాణ్యత, వసతి గదులు,పరిశుభ్రత, కంప్యూటర్ ల్యాబ్, తరగతి గదులు తదితర సదుపాయాలను పరిశీలించారు. శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్న తీరు,శిక్షణ ప్రమాణాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.శిక్షణ పొందుతున్న సిబ్బందికి అవసరమైన అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు, వేసవి వేడి ఎక్కువగా ఉన్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలని,సంబంధిత అధికారులను ఆదేశించారు.శిక్షణలో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఆధునిక పోలీసింగ్‌కు అవసరమైన నైపుణ్యాలను ట్రైనీలకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శిక్షణ కేంద్ర డీఎస్పీ గోవిందరావు, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం





## టీచర్లకు పదోన్నతులు కల్పించండి

**ఇచ్ఛాపురం మే 25 (వార్త):**స్కూల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మినాన చందనరావురాష్ట్రంలో పని చేస్తున్న ఉపాధ్యాయులకు వెంటనే పదోన్నతులు కల్పించాలని స్కూల్ టీచర్స్ అసోసియేషన్ (ఏపీఎస్టీఏ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మినాన చందనరావు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఆయన ఇచ్ఛాపురంలో పాత్రికేయులతో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న చాలా మంది ఉపాధ్యాయులు పదవీవిరమణ చేయడం వల్ల రాష్ట్ర వ్యాప్తంగా వందల సంఖ్యలో ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్ పోస్టులు ఖాళీగానే ఉన్నాయని పాఠశాలలు తెరిచేలోపు రేషనలేజేషన్, పదోన్నతుల ప్రక్రియ ముగించాలన్నారు. నెలవారీ పదోన్నతులు చేపట్టక పోవడం వలన అర్హత కలిగిన చాలా మంది సెకెండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు పదోన్నతి పొందకుండానే రిటైర్డ్ కావడం వల్ల ఆర్థిక నష్టం జరుగుతుందన్నారు. అదేవిధంగా అర్హులు కలిగిన స్కూల్ అసిస్టెంట్ లకు జూనియర్ లెక్చరర్ పదోన్నతులు కల్పించాలన్నారు. కేంద్ర ప్రభుత్వ మెమో నెంబర్ 57 ప్రకారం 2003 డీఎస్సీ అభ్యర్థులకు పాత పెన్షన్ విధానం వర్తింప జేయాలని విజ్ఞప్తి చేశారు.



## ఈదుపురంలో ఉపాధి పనులు

**ఇచ్ఛాపురం మే25(వార్త):**ఈదుపురం గ్రామ పంచాయతీలో ఉపాధిహామీ పనులు ప్రారంభించారు. 9 లక్షల రూపాయలతో చేపట్టనున్న కోమటి చెరువు పనులు ను వైస్ ఎంపిపి దువ్వు వివేకానంద రెడ్డి ప్రారంభించారు. 18 గ్రూప్ లకు పని కల్పించారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి ప్రతినిధి ఉప్పాడ రాజా రెడ్డి,మాజీ ఎంపీటీసీ దుక్క నీలాద్రి రెడ్డి,ఉప్పాడ ఈశ్వర రావు దువ్వు నీలయ్య,ఆసి ధర్మరాజు,ఫీల్డ్ అసిస్టెంట్ ఆర్తో బేహారా తదితరులు పాల్గొన్నారు.

## వేసవి హోంవర్కుల పరిశీలన



**నరసన్నపేట, మే 25 (వార్త):** విద్యాశాఖ ఆదేశాల మేరకు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఇచ్చిన వేసవి సెలవుల హోంవర్కులను ఉపాధ్యాయులు క్రమం తప్పకుండా పరిశీలించాలని మండల విద్యాశాఖ అధికారులు (ఎంఈఓలు) ఉప్పాడ శాంతారావు, పేడాడ దాలినాయుడు సూచించారు. నరసన్నపేట మండలంలోని తండ్యాలవానిపేట ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన హోంవర్క్ పరిశీలన కార్యక్రమంలో వారు మాట్లాడారు. వేసవి సెలవుల సమయంలో విద్యార్థులు విద్యకు దూరం కాకుండా ఉండేందుకు హోంవర్క్‌లు ఉపయోగపడతాయని, ఉపాధ్యాయులు వాటి పురోగతిని పరిశీలిస్తూ అవసరమైన సూచనలు అందించాలని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయుడు జామి రమేశ్ విద్యార్థులు పూర్తి చేసిన హోంవర్క్ పుస్తకాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. విద్యార్థులు తమకు అప్పగించిన పనులను నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని, చదువుపై నిరంతర శ్రద్ధ కొనసాగించాలని సూచించారు. విద్యార్థుల విద్యాభివృద్ధిలో తల్లిదండ్రుల పాత్ర కూడా ఎంతో కీలకమని పేర్కొంటూ, ఇంటి వద్ద పిల్లలు హోంవర్క్ పూర్తి చేసేలా ప్రోత్సహించాలని కోరారు. సెలవులను సద్వినియోగం చేసుకుంటూ ప్రతిరోజూ కొంత సమయం చదువుకు కేటాయించాలని విద్యార్థులకు సూచించారు. వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు ప్రారంభమైనప్పుడు విద్యార్థులు సులభంగా పాఠ్యాంశాలను అర్థం చేసుకునేందుకు హోంవర్క్‌లు దోహదపడతాయని విద్యాశాఖ అధికారులు తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు దాసునాయుడు జన్మదిన వేడుకలు



**పోలాకి, మే 25(వార్త):** శ్రీకాకుళం జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు మెండ దాసు నాయుడు జన్మదిన వేడుకలు ఆదివారం నరసన్నపేట నియోజకవర్గం పోలాకి మండలం గాతలవలస పంచాయతీ పరిధిలోని బసివలస గ్రామంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చిన అభిమానులు, పార్టీ కార్యకర్తలతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా స్వగ్రామానికి చేరుకున్న దాసు నాయుడు కుటుంబ సభ్యులతో కొంతసేపు ముచ్చటించి వారి ఆశీర్వాదాలు అందుకున్నారు. అనంతరం అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను నిర్వహించారు. కేక్‌ను అభిమానులకు పంపిణీ చేసి శుభాకాంక్షలు స్వీకరించారు. వేడుకల్లో పాల్గొన్న అభిమానులు దాసు నాయుడిపై తమ అభిమానాన్ని ప్రత్యేకంగా చాటుకున్నారు. యువత సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ పార్టీ బలోపేతానికి సేవలందిస్తున్న నాయకుడిగా ఆయనను కొనియాడారు. జిల్లా వ్యాప్తంగా ఆయనకు ఉన్న ఆదరణ వేడుకల్లో స్పష్టంగా కనిపించిందని పలువురు పేర్కొన్నారు. జన్మదిన సందర్భంగా అభిమానులు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పలువురు నాయకులు, కార్యకర్తలు ఆయన దీర్ఘాయుష్షుతో ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, యువత ప్రతినిధులు, అభిమానులు, గ్రామ పెద్దలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రైవేటు స్కూల్స్ సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి

**ఇచ్ఛాపురం మే 25 (వార్త):** నియోజకవర్గ ప్రైవేటు స్కూల్స్ యాజమాన్యాలు తమ సమస్యల గురించి స్థానిక ఎంఎల్ఏ ప్రభుత్వ విప్ బెందాలం అశోక్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఇన్నాళ్లు లేని హడావిడి ఒక్కసారి గా రూల్స్ ను పాటించాలని ప్రైవేట్ స్కూల్స్ పై ఒత్తిడి నీ కలగజేస్తున్నారని తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఏ రూల్ పెట్టిన కొంత కాల పరిమితి ఇవ్వాలని , కొత్త జి ఓ లకు సంబంధించి ప్రొసీజర్స్ తెలపని లాంటి పలు విషయాలు తెలియజేశారు. ఈ విషయం ఎం ఎల్ ఎ సానుకూలంగా స్పందించారని చెప్పారు. ఈ కార్యక్రమం లో స్టేట్ వైస్ ప్రెసిడెంట్ దక్కత కృష్ణ మూర్తి రెడ్డి , మహర్షి స్కూల్ ప్రసాద్,వివేకానంద వల్లభ రావు శ్రీనివాస రవి బాబు, శారద నారాయణ ఎస్ కె పి బాలు, వినాయక కృష్ణ మూర్తి, గిన్ని వెంకట రమణ, నియోజక వర్గ సెక్రటరీ కోట రామారావు, మాజండేయులు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



# రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

* ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి * మాకివలసలో పచ్చిరొట్ట, వరి విత్తనాల పంపిణీ

**నరసన్నపేట, మే25 (వార్త):** రైతాంగ సంక్షేమం, వ్యవసాయాభివృద్ధే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి పేర్కొన్నారు. సోమవారం నరసన్నపేట మండలం మాకివలస రైతు సేవా కేంద్రం (ఆర్ఎస్‌కే)లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పచ్చిరొట్ట, వరి విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులకు స్వయంగా విత్తన బస్తాలను అందజేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ, భూసారాన్ని పెంపొందించడంతో పాటు రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించడంలో పచ్చిరొట్ట ఎరువులు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. జనుము, పిల్లిపెసర వంటి పచ్చిరొట్ట పంటల సాగు ద్వారా భూమికి అవసరమైన నత్రజని సహజసిద్ధంగా లభిస్తుందని, తద్వారా నేల సారవంతత పెరిగి పంట దిగుబడులు మెరుగుపడతాయని వివరించారు. వ్యవసాయ వ్యయాలను తగ్గించుకోవడంతో పాటు నాణ్యమైన దిగుబడులు సాధించేందుకు రైతులు పచ్చిరొట్ట పంటల సాగును ప్రోత్సహించాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న విత్తనాలను సద్వినియోగం చేసుకుని శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులను అవలంబించాలని కోరారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని అన్ని రైతు సేవా కేంద్రాల్లో పచ్చిరొట్ట, వరి విత్తనాలను అందుబాటులో ఉంచుతున్నామని ఎమ్మెల్యే తెలిపారు.



విత్తనాల పంపిణీలో ఎటువంటి జాప్యం లేకుండా రైతులకు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ రోణంకి కృష్ణంనాయుడు మాట్లాడుతూ, రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, సాంకేతిక సలహాలు అందించడంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందన్నారు. రైతుల ఆదాయం పెంపు లక్ష్యంగా పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నరసన్నపేట వంశధార డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ శిమ్మ చంద్రశేఖర్, మాజీ సర్పంచులు యాళ్ల వేణుగోపాలరావు, యాళ్ల ధర్మారావు, శిమ్మ జగన్నాథం, ఆర్.బి. రామన్న, ఉప సర్పంచ్ పొట్నూరు సత్యనారాయణ, అరవల చంద్రమోహన్, మార్పు గోవిందరావు, వ్యవసాయ శాఖ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## బెట్టింగ్ ఆన్లైన్ గేమ్స్ జోలికి వెళ్లొద్దు

**పలాస, మే 25 (వార్త):** జిఎంఈ కాలనీలో పోలీసులు అవగాహన గర్జనతో ప్రజల్లో చైతన్యం పెంపొందించారు. కాశీబుగ్గ ఎస్ ఐ ఆర్. నరసింహమూర్తి ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది కాలనీలో సోమవారం రాత్రి సందర్శించారు. కాలనీ ప్రజలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎస్సై నరసింహమూర్తి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా గ్రామస్తు లకు కీలక సూచనలు చేశారు. ముఖ్యంగా నారీ శక్తి ప్రాముఖ్యత, మహిళల హక్కులు, కొత్త చట్టాలపై అవగాహన కల్పిస్తూ మహిళలు ధైర్యంగా ముందుకు రావాలని ప్రోత్సహించారు. గ్రామ భద్రతపై ప్రత్యేకంగా దృష్టి సారించిన పోలీసులు, దేవాలయాలు, మసీదులు, చర్చిల వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. గ్రామంలో జరిగే పండుగలు, ఉత్సవాల సమాచారం ముందుగానే పోలీస్ స్టేషన్కు తెలియజేయాలని కోరారు. నేటి సమాజాన్ని వేధిస్తున్న సైబర్ నేరాలు, ఆన్లైన్ మోసాలు, బెట్టింగ్, గ్యాంబ్లింగ్, గంజాయి, నాటు సారా అక్రమ రవాణా వంటి అంశాలపై తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ఇలాంటి అక్రమ కార్యకలాపాల్లో పాల్గొంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. బాల్యవివాహాలు, మహిళలపై జరుగుతున్న నేరాలు వంటి సున్నిత అంశాలపై ప్రజల్లో చైతన్యం పెంచుతూ, అత్యవసర పరిస్థితుల్లో 112 సేవలను వినియోగించుకోవాలని సూచించారు. కాలనీలో శాంతి భద్రతలు కాపాడటంలో ప్రజల భాగస్వా మ్యం ఎంతో కీలకమని పోలీసులు పేర్కొన్నారు.



పోలీసులు ఇచ్చిన సూచనలకు గ్రామస్తులు సానుకూలంగా స్పందించి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. జిఎంఈ ఈ టైంలో కాలనీలో పోలీసులు నిర్వహించిన ఈ అవగాహన కార్యక్రమం గ్రామ ప్రజల్లో చైతన్యాన్ని నింపారు.

## జిల్లా ఫుట్ బాల్ అసోసియేషన్ కార్యదర్శిగా వేదుల

**ఇచ్ఛాపురం మే 25 (వార్త):** జిల్లా ఫుట్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా ఇచ్ఛాపురంనకు చెందిన ప్రముఖ ఆర్కిటెక్చర్ వేదుల సంతోష్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆది వారం శ్రీకాకుళం నగరంలోని ఓ ఫంక్షన్ హాల్లో జిల్లా ఫుట్ బాల్ అసోసియేషన్ విస్తృతస్థాయి సమా వేశంతోపాటు నూతన కార్యవర్గ ఎన్నిక నిర్వహిం చారు. ఫుట్బాల్ అసోసియేషన్, శాప్ ప్రతినిధులు, ఒలింపిక్ అసోసియేషన్ ప్రతినిధుల సమక్షంలో అడ్వకేట్ సూరు గోవిందరాజులు (గోపి) ఎన్నికల అధికారిగా వ్యవహరించిఈ ఎన్నికల ప్రక్రియ పూర్తిచేశారు.అధ్యక్షుడు గా శ్రీనివాసరావు ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఏపీ ఫుట్ బాల్ అసోసి యేషన్ ప్రతినిధులు జి.పవన్ కుమార్, శేషగిరిరావు, నాని, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ కార్యదర్శి మెం టాడ సాంబమూర్తి, జిల్లా నలుమూలల నుంచి ఫుట్బాల్ క్లబ్ల ప్రతినిధులు, సీనియర్ క్రీడాకా రులు హాజరయ్యారు. జిల్లాలో ఫుట్బాల్ క్రీడాభి వృద్ధికి సమష్టిగా కృషి చేద్దామని, పాఠశాలల్లో ఫుట్ బాల్ క్రీడను పీడీ, పీఈటీల సహాయంతో మరింత విస్తృతం చేద్దామని నూతన కార్యవర్గం ప్రతిని ధులు స్పష్టం చేశారు.



## నవోదయకు ఎర్రముక్కాం విద్యార్థి



**సోంపేట, మే 25 (వార్త):** జవహర్ నవోదయ విద్యాలయంలో 9వ తరగతి ప్రవేశానికి నిర్వహించిన ఎంపిక పరీక్షలో ఈ మండలం ఎర్రముక్కాం గ్రామానికి చెందిన బైపల్లి మణిదీప్ ఏడవ ర్యాంకు సాధించి వెన్నెల వలస నవోదయ కు ఎంపికయ్యాడు. మణిదీప్ తల్లిదండ్రులు ఇద్దరు ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. ఘనవిజయం సాధించిన సందీప్ ప్రతిభ పట్ల తల్లిదండ్రులు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## కూటమి పాలనలో నీటి కష్టాలు

* పాతపట్నం నియోజకవర్గంలో తీవ్ర తాగునీటి ఎద్దడి
* ఉద్దానం తాగునీటి ప్రాజెక్టుపై ప్రభుత్వ నిర్లక్ష్యం దుర్మార్గం
* మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి

**కొత్తూరు, మే 25 (వార్త):** రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు గుక్కెడు మంచినీటి కోసం అల్లాడుతుంటే, టీడీపీ కూటమి ప్రభుత్వం కనీస బాధ్యత లేకుండా వ్యవహరించడం దుర్మార్గమని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యురాలు, పాతపట్నం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అత్యంత ప్రతిష్టాత్మకంగా, మానవీయ కోణంలో చేపట్టిన ఉద్దానం కిడ్నీ బాధితుల తాగునీటి ప్రాజెక్టు పట్ల ప్రస్తుత ప్రభుత్వం అవలంబిస్తున్న నిర్లక్ష్య వైఖరి అత్యంత శోచనీయమన్నారు. దశాబ్దాల కాలంగా ఉద్దానం ప్రాంత ప్రజలు కిడ్నీ వ్యాధులతో అల్లాడుతుంటే, వారి కష్టాలను శాశ్వతంగా తీర్చాలనే సంకల్పంతో వందల కోట్ల వ్యయంతో రక్షిత మంచినీటి పథకాన్ని పూర్తి చేశారని గుర్తుచేశారు. కానీ నేడు అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం దీని నిర్వహణను పూర్తిగా గాలికి వదిలేసి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతోందని ఆరోపించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి ఎక్కడ మంచి పేరు వస్తుందోననే కుళ్లు రాజకీయంతోనే ఈ ప్రాజెక్టును నిర్వీర్యం చేస్తున్నారని, కిడ్నీ వ్యాధిగ్రస్తులకు సంజీవని లాంటి ఈ పథకాన్ని నిర్లక్ష్యం చేయడం ఉత్తరాంధ్ర ప్రజలను వంచించడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు.పాతపట్నం నియోజకవర్గంలోని మిగిలిన గ్రామాలకు ఉద్దానం తాగునీటిని విస్తరించే పథకం పనులు ప్రస్తుత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల పూర్తిగా అటకెక్కాయని రెడ్డి శాంతి విమర్శించారు. నిధులు విడుదల చేయకుండా, పనుల పురోగతిని సమీక్షించకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోందని దుయ్యబట్టారు. ఇప్పటికే పూర్తయిన ప్రాజెక్టు పంపిణీ వ్యవస్థను సరిగ్గా నిర్వహించకపోవడం వల్ల చాలా గ్రామాలకు నీరు అందడం లేదని, నిర్వహణ లోపం వల్ల పైపులైన్లు లీకవుతున్నా పట్టించుకునే నాథుడే లేడని ఆవేదన వ్యక్తం చేశారు. వేసవి ఎండలు మండుతున్నా, అనేక గ్రామాల్లో నీటి ఎద్దడి తీవ్రంగా ఉన్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని ధ్వజమెత్తారు. నియోజకవర్గంలో ప్రజలు గుక్కెడు నీటి కోసం మైళ్ల దూరం వెళ్లి తెచ్చుకోవాల్సిన దుస్థితి కల్పించడం ఈ ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమన్నారు. కేవలం రాజకీయ కక్ష సాధింపు కోసమే జల జీవన్ మిషన్ పనులను నిలిపివేస్తూ, మంచినీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించకుండా రాష్ట్రంలో నీటి సరఫరా వ్యవస్థను కూటమి ప్రభుత్వం పూర్తిగా కుప్పకూల్చిందని ఆమె ఆరోపించారు.




### శుభలయ అమ్మవారి వీధికి..

## తాగునీరు అందించండి

* ఖాళీ బిందెలతో వీధివాసుల ఆందోళన * ఐదేళ్లుగా పనిచేయని కుళాయిలు * ఇబ్బందులు పడుతున్న వీధివాసులు




**హిరమండలం, మే 25 (వార్త):** హిరమండలం మేజర్ పంచాయతీలోని శుభలయ కాలనీలోని అమ్మవారి వీధికి కుళాయిల ద్వారా తాగునీరు అందించేలా చూడాలని వీధివాసులు కోరుతున్నారు. కాలనీలో పైపులైన్లు వేసినప్పటికీ ఐదేళ్ల నుంచి తాగునీరు అందడం లేదన్నారు. దీంతో నీటి కోసం ఇబ్బందులు పడుతున్నామన్నారు. నీటి సమస్యపై అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకోలేదన్నారు. తక్షణం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు స్పందించి దేవుడి వీధిలో నీటి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

## పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించండి

* జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

**శ్రీకాకుళం, మే25 (వార్త):** పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేద్దామని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పిల్లల తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని అరసవల్లిలో ఆదిత్య నగర్ 1వ లైన్ లో విద్యార్థుల గృహాలను సోమవారం సందర్శించారు. 1వ లైన్ లోని నిద్దాన సంతోష్ కుమారులు సందీప్ 9వ తరగతి, యువరాజ్ 8వ తరగతి పూర్తి చేశారు. తదుపరి 2వ లైన్ లో నివసిస్తున్న బెల్లాన లింగమూర్తి ఇంటిలో పిల్లలు హరికృష్ణ 8వ తరగతి, రితీష్ 7వ తరగతి పూర్తి చేసుకున్నారు. బర్ల రాము పిల్లలు భార్గవ్ కుమార్ 7వ తరగతి పూర్తి చేసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న వారికి నేషనల్ మెరిట్ అండ్ మీన్స్ స్కాలర్‌షిప్స్ వస్తాయని తల్లిదండ్రులకు వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న విద్యార్థులకు ఐఐఐటిల్లో 4 శాతం వెసులుబాటు కల్పిస్తారన్నారు. నిర్వహించిన బడి పిలుస్తోంది కార్యక్రమంలో సోమవారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమయంలో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు బాగున్నాయన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఆధునిక బోధన, అధునాతన సామగ్రి పిల్లలు అభివృద్ధికి తోడ్పడతాయన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అర్హత గల ఉపాధ్యాయులు బోధిస్తారని చెప్పారు. ప్రవేశాలు పొందే వారికి ప్రభుత్వం అందిస్తున్న విద్యార్థి మిత్ర (పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు, నోట్ పుస్తకాలు, బ్యాగు, బెల్టు) పథకం ద్వారా ఉచితంగా కిట్ల పంపిణీ, మధ్యాహ్న భోజన పథకం (డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం) ద్వారా పౌష్టికాహారం, తదితరాల గురించి తెలియజేస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించాలని తల్లిదండ్రులను ఆయన కోరారు. పిల్లల ఇళ్లకు వెళ్లి ప్రభుత్వం కల్పిస్తున్న ప్రోత్సాహకాలు, అందిస్తున్న పథకాలను తల్లిదండ్రులకు వివరించి ప్రవేశాలను ప్రోత్సహిస్తున్నారు. గ్రామాల్లో ర్యాలీల ద్వారా అవగాహన కల్పిస్తున్నారు. విద్యా సంవత్సరంలో ప్రవేశాలపై ప్రభుత్వం ముందస్తుగానే దృష్టి సారించిందని, అంగన్వాడీ కేంద్రాల్లో చదువుతున్న పిల్లలను (అయిదు సంవత్సరాలు పూర్తయిన వారు) ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేలా ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు వివరించారు. విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలకు తరలించేందుకు పెద్దఎత్తున అవగాహన కల్పిస్తున్నట్లు వివరించారు. గడిచిన కొన్ని రోజులుగా క్షేత్రస్థాయిలో అధికారులు, ఉపాధ్యాయులు పర్యటిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎ. రవిబాబు, ఎంఈఓ నత్తల కృష్ణ, ఉపాధ్యాయులు, విద్యా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546